

అలరించిన నృత్యప్రదర్శన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ నిత్యకళావేదికపై శనివారం హైదరాబాద్‌కు చెందిన భవానీ నృత్యాంజలి కళాక్షేత్రం వారు నిర్వహించిన సంప్రదాయ నృత్యప్రదర్శన భక్తులను అకట్టుకుంది.



ఘనంగా వసంతోత్సవం

ఆస్పరి: శ్రీగిరి కట్టెల తిప్పన్న తాత ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం చిగిళి గ్రామంలో వసంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తాత ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు.



రెచ్చిపోయిన టీడీపీ గూండాలు

సి.బెళగల్ మండలం ఇనగండ్ల గ్రామంలో టీడీపీ గూండాలు రెచ్చిపోయారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై కర్రలతో దాడి చేశారు. ఈ ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. 8లో▸

న్యూస్‌రీల్

రెండో బ్యాలెట్ యూనిట్ల కేటాయింపు



మాట్లాడుతున్న కలెక్టర్ సృజన

కర్నూలు(సెంట్రల్): కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధ్యక్షతన జనరల్ అబ్జర్వర్లు, జాఫర్, మీర్ తారిఖ్ అలీ, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం కర్నూలు పార్లమెంట్‌కు అవసరమైన రెండో బ్యాలెట్ యూనిట్లను కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కర్నూలు పార్లమెంట్ స్థానానికి సంబంధించి మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా 120 శాతం బఫర్‌తో బ్యాలెట్ యూనిట్లను ఫస్టు లెవల్ చెక్ పూర్తి చేసి అన్ని నియోజకవర్గాలకు పంపినట్లు చెప్పారు. కర్నూలు పార్లమెంట్ స్థానానికి నోటాతో కలిపి 20 మంది అభ్యర్థులు బరిలో ఉండడంతో రెండో బ్యాలెట్‌యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె వివరించారు. కర్నూలు 258, పత్తికొండ 255, కోడుమూరు 275, ఎమ్మిగనూరు 272, మంత్రాలయం 237, ఆదోని 256, ఆలూరులో నియోజకవర్గంలోని 294 పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి, డీపీఓ నాగరాజునాయుడు పాల్గొన్నారు.

రేపు కర్నూలుకు స్పెషల్ జనరల్ అబ్జర్వర్

కర్నూలు(సెంట్రల్): స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రామ్ మోహన్ శర్మ సోమవారం కర్నూలు రానున్నారు. ఆయన హైదరాబాద్ నుంచి బయలుదేరి మధ్యాహ్నానికి కర్నూలు చేరుకుంటారు. మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల మధ్య జిల్లా యంత్రాంగం, ఎన్నికల అబ్జర్వర్లతో సమావేశం నిర్వహించి సాయంత్రం నంద్యాలకు వెళ్లనున్నారు.

రికార్డు ఉష్ణోగ్రతలు



కర్నూలు(అగ్రికల్చర్): రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే నమోదు అవుతుండటం గమనార్హం. ప్రపంచంలోనే 4వ అత్యధిక వేడి కలిగిన జిల్లాగా నంద్యాల.. కర్నూలు 9వ అత్యధిక వేడి కలిగిన నగరంగా నమోదైంది. ఎండలు, వడగాడ్పుల తీవ్రత కొనసాగుతోంది. శనివారం కర్నూలు జిల్లాలో 5 మండలాలు, నంద్యాల జిల్లాలో 19 మండలాల్లో హీట్‌వేవ్ నమోదైంది. శుక్రవారం నాటితో పోలిస్తే కాస్త వేడి తగ్గింది. మంత్రాలయంలో 45.7, కౌతాళంలో 45.5, కోడుమూరులో 44.8, హొళగుందలో 44.6, ఎమ్మిగనూరులో 44.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఈ మండలాల్లో హీట్‌వేవ్ ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ ప్రకటించింది.

- నంద్యాల జిల్లా దొర్నిపాడు, కోవెలకుంట్లలో 46.2, పాణ్యంలో 45.9, సంజామలలో 45.7, శ్రీశైలంలో 45.6, మిడుతూరులో 45.5, నందికొట్కూరు, డోన్, ఆత్మకూరు, బనగానపల్లిలో 45.4, ఆళ్లగడ్డలో 45.3, పగిడ్యాలలో 45.2, బండిఆత్మకూరు, చాగలమర్రిలో 44.9, శిరువెళ్ల, కొలిమిగుండ్ల, రుద్రవరం, మహానందిలో 44.8, అవుకులో 44.6 డిగ్రీల ప్రకారం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రాష్ట్రంలోనే మైనార్టీ ఓట్లు అత్యధికంగా ఉన్న నియోజకవర్గం. ఇక్కడ రెండు దఫాలుగా టీడీపీ ఘోర ఓటమి. ఈసారి కూడా అదే పరిస్థితి కన్పించడంతో కుమారుడిని ఓటమి గండం గట్టెక్కించేందుకు తండ్రి రంగంలోకి దిగాడు. తన వద్దనున్న అస్త్రశస్త్రాలన్నీ ప్రయోగిస్తున్నాడు. కానీ ఉపయోగం లేదు. దీంతో కూటమిలోని ఓ పార్టీని పక్కనపెట్టారు. ప్రత్యర్థి పార్టీల నేతలకు వల వేస్తున్నాడు. ఏదీ తనకు అనుకూలంగా లేకపోవడంతో తన బలమైన 'డబ్బు మూటల'ను దించాడు. ఓటుకు రూ.2వేల చొప్పున పంచేందుకు సిద్ధమయ్యారు. కానీ నియోజకవర్గంలో రాజకీయ పరిస్థితులను బేరీజు వేసుకుంటే టీడీపీ గెలుపు అవకాశాలు స్వల్పంగా ఉన్నాయి. దీంతో డబ్బు ఖర్చు విషయంలోనూ తండ్రీకొడుకుల మధ్య తగువు నెలకొన్నట్లు తెలుస్తోంది.

– సాక్షి ప్రతినిధి, కర్నూలు

ఓటమి భయంలో కొడుకు.. డబ్బు మూటలతో తండ్రి!





ఆశలు వదులుకుంటున్న టీడీపీ

- మైనార్టీ ఓట్లు పడవనే భయం
- ఇప్పటికే బీజేపీని పూర్తిగా దూరం పెట్టిన వైనం
- ప్రచారంలో ఎక్కడా కన్పించని కాషాయ కండువా
- టీడీపీలో చేరాలని ప్రత్యర్థి కార్పొరేటర్లు, నేతలకు వల
- ఓటుకు రూ.2వేల చొప్పున పంచేందుకు సిద్ధం

సార్వత్రిక ఎన్నికల్లో ఈ నియోజకవర్గంపైనే అందరి దృష్టి. టీడీపీ నుంచి ఓ 'బిజినెస్'మ్యాన్, వైఎస్సార్‌సీపీ తరఫున ఓ ఉన్నత విద్యావంతుడు పోటీలో ఉన్నారు. తండ్రి పేరు, ఇంటి పేరు మినహా మరో అర్హత టీడీపీ అభ్యర్థికి లేదు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి సాధారణ కుటుంబం నుంచి వచ్చి పెద్ద చదువు, ఉద్యోగం చేసి తనకంటూ గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి. పేదరికం విలువ తెలిసినోడు. పైగా తాను పోటీ చేసే సామాజికవర్గం మొత్తం తమ అభ్యర్థిని కచ్చితంగా గెలిపించుకోవాలనే నిర్ణయానికి వచ్చారు. ఇదే ఇప్పుడు ప్రత్యర్థిపార్టీ అభ్యర్థిలో గుబులు రేపుతోంది. ఈ నియోజకవర్గంలో మైనార్టీ ఓట్లు 1.15లక్షలు. నియోజకవర్గంలో గెలుపోటములను నిర్దేశించే ఓటర్లు వీరే. అయితే బీజేపీతో టీడీపీ పొత్తు పెట్టుకోవడంతో ఈ ఓట్లు తమకు రావనే భావనలో టీడీపీ అభ్యర్థి ఉన్నారు. అందుకే తన నామినేషన్ నుంచి ప్రచారం దాకా ఎక్కడా కాషాయ జెండా కన్పించలేదు. కషాయ జెండా, కమలం గుర్తు కన్పిస్తే బీజేపీ ఓట్లు దూరమవుతాయనేది ఈ అభ్యర్థి భావన. అయితే తన తండ్రి ఏకంగా బీజేపీలోనే ఉన్నారనే విషయాన్ని ఆయన మర్చిపోయాడు. ఇదే సమయంలో మైనార్టీ ఓటర్లకు మాత్రం ఈ దఫా ఎవరికి ఓటు వేయాలనే విషయంలో ఓ స్పష్టత ఉంది. ఇది గ్రహించిన టీడీపీ అభ్యర్థి తండ్రి రంగంలోకి దిగి ప్రలోభాలకు తెరలేపాడు.

ఒకరిది జన బలం.. మరొకరిది ధన బలం

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ప్రజల మద్దతుతో గెలవాలనే భావనలో ప్రచారం చేస్తుంటే, టీడీపీ అభ్యర్థి తండ్రి మాత్రం డబ్బుతోనే రాజకీయం చేస్తున్నాడు. ఓ టీంను నియమించుకుని, వారికి జీతాలు ఇస్తూ 50 ఓట్లు ప్రభావితం చేసే వ్యక్తుల నుంచి పార్టీలతో సంబంధం లేకుండా ఓ జాబితా సిద్ధం చేయించారు. వీరందరికీ ఫోన్లు చేసి స్వయంగా పిలిపించుకుని డబ్బులిస్తూ, తన కుమారుడికి మద్దతు ఇవ్వాలని కోరుతున్నాడు. ప్రత్యర్థి పార్టీల నుంచి అనుకూలత లేకపోవడంతో తాను 2014, తన కుమారుడు 2019లో ఓడిపోయామని.. ఈ దఫా తన కుమారుడు ఓడిపోతే రాజకీయల నుంచి పూర్తిగా దూరం కావడంతో పాటు నియోజకవర్గాన్ని వదిలేసి హైదరాబాద్‌కు వెళ్లి రాజకీయాలు చేసుకుంటారని చెబుతున్నారు. ఓడిపోతే హైదరాబాద్‌కు వెళ్లి రాజకీయాలు చేసేవాడు, గెలిచినా అదే చేస్తాడు. అలాంటి వ్యక్తి రాజకీయాలకు ఏం పనికొస్తారని ప్రత్యర్థిపార్టీల నేతలు గట్టిగానే బదులిస్తున్నారు. ఇలాంటి వారికి మాకు సాయం చేయకపోయినా ఫర్వాలేదు. వైఎస్సార్‌సీపీ కోసం తిరగకుండా ఇంట్లో మౌనంగా కూర్చుంటే సరిపోతుందని సెలవిస్తున్నారు. ఒకరిద్దరు డివిజన్‌స్థాయి నేతలు ఆయన ప్రలోభాలకు లొంగడం మినహా తక్కిన వారంతా ధిక్కారస్వరం వినిపించడం గమనార్హం.

ఓటుకు రూ.2వేల చొప్పున రూ.50కోట్లు పంచేందుకు సిద్ధం

పోలింగ్ ఈ నెల 13న జరగనుంది. ఈ లోపు ఓటుకు రూ.2వేల చొప్పున 2.50లక్షల ఓట్లకు రూ.50కోట్లు పంచేందుకు నగదు సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. తనకు అనుకూలంగా ఉన్న వ్యక్తుల ఇళ్లతో పాటు తన వ్యాపార సముదాయాల్లో నగదు నిల్వలను ఉంచినట్లు సమాచారం. ప్రతీ ఎన్నికల్లో కేవలం 50శాతం మాత్రమే ఈ నియోజకవర్గంలో పోలింగ్ జరుగుతోంది. ఇందులో మైనార్టీ ఓట్లు అధికంగా పోలవుతాయి. ఆ తర్వాతి స్థానంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓట్లు. ఈ వర్గాలన్నీ వైఎస్సార్‌సీపీకి అనుకూలమనే భావనలో టీడీపీ అభ్యర్థి ఉన్నారు. దీంతో వీరికి అవసరమైతే మరికొంత ఎక్కువ ఇచ్చేందుకు కూడా సిద్ధమయ్యారు. ఇప్పటికే కూటమి నేతలకు భారీగా ఖర్చు పెట్టారు. ఈ ఎన్నికల్లో రూ.80 కోట్ల నుంచి రూ.100కోట్లు ఖర్చు పెట్టేందుకు ఈ నేత సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ఖర్చు విషయంలో తండ్రీ, కొడుకుల మధ్య తగువు

నియోజకవర్గంలో ఓ సామాజికవర్గం ఓట్లు ఎన్ని, ఏ పార్టీకి ఎవరు అనుకూలంగా ఓటు వేసే అవకాశం ఉందని లెక్కలు వేశారు. దీంతో మైనార్టీ, ఎస్సీ ఓట్లు గెలుపును నిర్దేశించే స్థాయిలో ఉన్నాయి. ఎస్టీ, బీసీలు కూడా వైఎస్సార్‌సీపీ వైపు అధికంగా ఉన్నట్లు వారి లెక్కలో తేలింది. పోలింగ్‌కు కూడా వీరే ఎక్కువగా వస్తారు. దీంతో తక్కిన వర్గాల ఓట్లు తక్కువగా పోలయ్యే అవకాశం ఉందని అంచనా వేసి లెక్కలు వేస్తే తమకు పరాభావం తప్పదని తేలింది. అలాంటప్పుడు ఇంత డబ్బు ఖర్చు పెట్టడం అవసరం లేదని అభ్యర్థి తండ్రితో చెప్పినట్లు తెలుస్తోంది. అయితే 'గత రెండు ఎన్నికల్లో మనం ఓడిపోయాం. ఈ దఫా ఓడిపోతే వచ్చే ఎన్నికల్లో మనకు సీటు కూడా ఇవ్వరు. కచ్చితంగా గెలవాలి. డబ్బులు చూడకూడదు' అని తండ్రి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే బీజేపీతో పొత్తు వల్లనే ఇదంతా జరుగుతోందని, పొత్తు పెట్టుకున్నందుకు చంద్రబాబును కూడా నిష్టూరమాడుతున్నట్లు చర్చ జరుగుతోంది.

నేడు నీట్ పరీక్ష

- జిల్లాలో 7 కేంద్రాల ఏర్పాటు
- పరీక్షకు హాజరుకానున్న 4,934 మంది విద్యార్థులు

కర్నూలు (సిటీ): వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశానికి జాతీయస్థాయి అర్హత ప్రవేశ పరీక్ష (నీట్)ను ఆదివారం నిర్వహించనున్నారు. ఇందుకోసం జిల్లాలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు ఆఫ్‌లైన్ విధానంలో నిర్వహించనున్న ఈ పరీక్షకు 4,934 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు రెండు గంటల ముందుగా చేరుకోవాల్సి ఉంది. మధ్యాహ్నం 1:30 గంట తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబోరని పరీక్షను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. మొత్తం 200 ప్రశ్నలకుగాను 180 ప్రశ్నలకు మాత్రమే సమాధానం రాయాల్సి ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు నాలుగు మార్కులు, సమాధానం తప్పు అయితే ఒక్కోదానికి ఒక మార్కు తగ్గిస్తారు. మొత్తం 720 మార్కులకు పరీక్ష ఉంటుంది.

విద్యార్థులకు సూచనలు

➤ విద్యార్థినులు ముక్కుపుడక సహా చెవులకు దిద్దులు, చేతులకు గాజులతో పాటు ఎటువంటి ఆభరణాలను ధరించరాదు.
➤ చేతికి స్మార్ట్, సాధారణ వాచీలను సైతం ధరించకూడదు.
➤ జీన్స్ ప్యాంట్లు వంటి వస్త్రాలను ధరించకుండా సాధారణ దుస్తుల్లోనే రావాల్సి ఉంది.
➤ తలకు టోపీ, కళ్లకు బ్లాక్ సన్ గ్లాసెస్ ధరించకూడదు.
➤ ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించరు.
➤ పరీక్ష కేంద్రాల వెలుపల విద్యార్థులను మెటల్ డిటెక్టర్లతో తనిఖీలు చేస్తారు.
➤ విద్యార్థులు నీట్ అడ్మిట్ కార్డుతో పాటు వాటర్ బాటిల్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ప్రభుత్వం జారీ చేసిన ఆధార్, పాన్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడీ, రేషన్ కార్డు, 12వ తరగతి అడ్మిషన్ కార్డులో ఏదో ఒక ఒరిజినల్ గుర్తింపు కార్డును తీసుకెళ్లాలి. శారీరక వైకల్యం గల విద్యార్థులు సంబంధిత ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాన్ని వెంట తీసుకెళ్లాలి. పరీక్ష రాసేందుకు అవసరమైన పెన్నులను కేంద్రాల్లోనే ఇస్తారు.

హజ్ యాత్రికులకు వ్యాక్సినేషన్

కర్నూలు(హాస్పిటల్): హజ్ యాత్రకు బయలుదేరుతున్న వారికి శనివారం వ్యాక్సినేషన్ నిర్వహించారు. స్థానిక ఎ.క్యాంపులోని యుపీహెచ్‌సీలో వీరికి వ్యాక్సినేషన్ వేశారు. కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హజ్ యాత్రికులకు మెనింగోకాకల్ వ్యాక్సిన్, ఇన్ఫ్లూయింజ వ్యాక్సిన్, ఓపీవీ ఓరల్ పోలియో అనే మూడు రకాల టీకాలు వేస్తామన్నారు. ఈ వ్యాక్సిన్లను అందరికీ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో డీపీఎంయు డాక్టర్ ఉమా, వైద్యాధికారిణి డాక్టర్ నాగప్రసాద్, డీపీవో విజయరాజు, ప్రాజెక్టనిస్టు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాటు కోసం కేంద్రం ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలిపారు. ఇప్పటికే వచ్చిన సీసీ కెమెరాలను పోలింగ్ కేంద్రాలకు పంపామని, వాటిని 10వ తేదీలోపు అమర్చి పనిచేస్తున్నాయో లేదో చెప్పాలని ఆర్వోలను ఆదేశించారు. శనివారం ఆమె తన క్యాంపు కార్యాలయం నుంచి ఎన్నికల అంశాలపై నియోజకవర్గాల ఆర్వోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మే 6, 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది మొత్తం ఓటు వేసేలా చూడాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. హోం ఓటింగ్‌కు సంబంధించి ఏ వాహనంలో వెళ్తున్నారు? వెళ్లే సమయంలో మైక్రో అబ్జర్వర్లు, రాజకీయ పార్టీలప్రతినిధులు, వీడియోగ్రఫీని ఏవిధంగా ఏర్పాటు చేసుకున్నారో డ్రై రన్ ననిర్వహించుకోవాలని సూచించారు. పార్లమెంట్‌కు సంబంధించి రెండో బ్యాలెట్‌ను పంపుతున్నామని, ఇందుకోసం చేపట్టిన ఈవీఎం కమిషనింగ్ ఆదివారం సాయంత్రంలోపు పూర్తి అవుతుందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఓటరు స్లిప్పులను మే 7వ తేదీలోపు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులను ఏ రూట్లో రాయలసీమ యూనివర్సిటీకి తరలించాలనే దానిపై తగిన ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆర్వోలు మౌర్య, భార్గవ్‌తేజ, శివనారాయణ్ శర్మ, శేషిరెడ్డి, రామలక్ష్మి, చిరంజీవి పాల్గొన్నారు.

ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి





సమావేశానికి హాజరైన కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్ , (ఇన్‌సెట్)మాట్లాడుతున్న స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్‌మిశ్రా

- స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్‌మిశ్రా

కర్నూలు(సెంట్రల్): ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా పోలీసులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికల నిర్వహణ, భద్రతా చర్యలపై జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన, పోలీసు పరిశీలకులు ఉమేష్‌కుమార్, ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేష్ భడాదియాలతో కలసి స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్‌మిశ్రా, అదనపు డీజీ(లా అండ్ ఆర్డర్) శంఖబ్రత బాగ్చీ సమీక్షించారు. ఈ సందర్భంగా పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ.. పోలీసులు ఏ పార్టీకి అనుకూలం గాని, వ్యతిరేకంగాని వ్యవహరించొద్దని సూచించారు. విధి నిర్వహణలో ఎక్కడా రాజీపడాల్సిన అవసరం లేదన్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత ఈవీఎంలను మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించాలన్నారు. పైలట్ కాన్వాయ్ వెనుక రివర్స్ కెమెరాలను అమర్చి ఈవీఎంలను తరలించే వాహనాల శ్రేణిని చిత్రీకరించాలన్నారు. ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో అసత్య కథనాలు వస్తే వెంటనే స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు వినియోగించే ఈవీఎంలు, శిక్షణకు వినియోగించే ఈవీఎంలను వేరుగా ఉంచాలన్నారు. ఏదైనా అనుకొని సంఘటన జరిగితే ఏ విధంగా స్పందించాలి అనే అంశంపై టెస్టు కాల్ నిర్వహించారు. జిల్లాకు కేటాయించిన అబ్జర్వర్లు పోలింగ్ సజావుగా జరుగుతుందో లేదో పరిశీలించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అంతకముందు జిల్లాలో ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం తీసుకున్న చర్యలను కలెక్టర్ డాక్టర్ జి.సృజన, ఎస్పీ జి.కృష్ణకాంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో కర్నూలు రేంజ్ డీఐజీ సీహెచ్ విజయారావు, అడిషనల్ ఎస్పీ నాగరాజు, ఎస్‌డీపీఓలు పాల్గొన్నారు.

సార్వత్రిక సమరం.. నిఘా కట్టుదిట్టం

- సమస్యాత్మక కేంద్రాలపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి
- సాయుధ బలగాలు, కెమెరాలతో పర్యవేక్షణ
- పాణ్యం, పత్తికొండ, ఆదోని, ఆలూరు అత్యంత సమస్యాత్మకం
- నెల రోజులుగా జిల్లాలో కేంద్ర బలగాలు

నియోజకవర్గం	పోలింగ్ కేంద్రాలు	అత్యంత సమస్యాత్మకమైనవి	సమస్యాత్మకమైనవి
కర్నూలు	258	16	7
పాణ్యం	357	64	3
పత్తికొండ	255	57	0
కోడుమూరు	275	30	2
ఎమ్మిగనూరు	272	33	0
మంత్రాలయం	237	25	2
ఆదోని	256	49	-
ఆలూరు	294	46	-
మొత్తం	2,204	320	14



కర్నూలు: ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత కీలకం. ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ అప్రమత్తమైంది. పోలింగ్ రోజున గొడవలు సృష్టించే రౌడీలు, కేడీలు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టింది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటి వద్ద భద్రత ఏర్పాట్లపై స్వయంగా 'పోలీస్ బాస్' పరిశీలిస్తారు. ఆయా కేంద్రాల్లో స్థానిక పోలీసులతో పాటు కేంద్ర సాయుధ బలగాలు ఉండే విధంగా కార్యాచరణ సిద్ధం చేశారు. ఎన్నికల నిర్వహణపై పోలీసు శాఖను అప్రమత్తం చేస్తూ ఎస్పీ కృష్ణకాంత్ వీడియో, సెట్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలను పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.

నెల ముందే కేంద్ర బలగాలు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నెల రోజుల ముందే కేంద్ర సాయుధ బలగాలు జిల్లాకు చేరాయి. ప్రశాంత ఎన్నికల నిర్వహణ కోసం సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో సాయుధ బలగాలు పర్యటిస్తూ ప్రజలకు భద్రత, ఓటు వినియోగంపై అవగాహన కల్పిస్తూ కవాతు నిర్వహిస్తున్నారు. సమాచార సేకరణ కోసం ఇంటెలిజెన్స్ స్పెషల్ బ్రాంచ్ విభాగాల సేవలను వినియోగిస్తున్నారు.

సమస్యాత్మక గ్రామాలపై నిఘా

ప్రతి ఎన్నికల్లో జిల్లాలోని పలు గ్రామాల్లో గొడవలు జరుగుతున్నాయి. రెండు వర్గాలు లేదా పార్టీల మధ్య గొడవలు జరుగుతుండడంతో స్థానికంగా ఉన్న సాధారణ పౌరుల ఓటింగ్‌కు అంతరాయం కలుగుతోంది. ఈ గొడవలు కొన్ని సందర్భాల్లో దాడులకు దారి తీస్తున్నాయి. గ్రామాలు, పట్టణాల్లో ఎలాంటి గొడవలకు ఆస్కారం లేకుండా ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రశాంత పోలింగ్ కోసం సాంకేతికతను పోలీసు శాఖ వినియోగిస్తోంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటోంది. వీటికి ప్రత్యేకంగా కేంద్ర బలగాలను కేటాయిస్తున్నారు. పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు వెబ్ కాస్టింగ్‌తో పర్యవేక్షిస్తారు. ఎక్కడైనా శాంతి భద్రతల సమస్య తలెత్తితే అక్కడికి త్వరగా చేరుకునేందుకు ప్రత్యేక బలగాలు వెళ్లేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు.

ప్రలోభాల కట్టడికి నిఘా

ఎన్నికల సమయంలో ధనం ఏరులై పారుతోందని ఫిర్యాదుల నేపథ్యంలో ప్రలోభాలను నియంత్రించేలా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. నగదు, మద్యం, కానుకల పంపిణీపై దృష్టి సారించి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు, విచారణలు కొనసాగుతున్నాయి. ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ బృందాలు కూడా తనిఖీలు చేస్తున్నాయి. అంతర్ రాష్ట్ర జిల్లా చెక్‌పోస్టుల వద్ద నిఘాను మరింత పెంచారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నగదు, మద్యం, కానుకలు రవాణా జరగకుండా చెక్‌పోస్టుల వద్ద పోలీసు, రవాణా సిబ్బంది కాకుండా ఇతర శాఖల నుంచి అధికారులను నియమించారు.

ఆ నాలుగు నియోజకవర్గాలు అత్యంత సమస్యాత్మకం

జిల్లాలో 8 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. పాణ్యం, పత్తికొండ, ఆదోని, ఆలూరు నియోజకవర్గాల్లో ఎన్నికల నిర్వహణ పోలీసు శాఖకు సవాలుగా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 2,204 పోలింగ్ కేంద్రాలు ఉండగా అందులో 330 అత్యంత సమస్యాత్మకం, 11 సమస్యాత్మకమైన కేంద్రాలుగా పోలీస్, రెవెన్యూ అధికారుల సంయుక్త విచారణలో గుర్తించారు. అత్యధికంగా పాణ్యం నియోజకవర్గంలో 357 పోలింగ్ కేంద్రాలకు గాను 64 అత్యంత సమస్యాత్మకమైనవిగా ఉన్నాయి. పత్తికొండలో 255 పోలింగ్ స్టేషన్లకు గాను 57 కేంద్రాలు, ఆదోనిలో 256 పోలింగ్ స్టేషన్లకు గాను 49 కేంద్రాలు సమస్యాత్మకమైనవిగా ఉన్నాయి. అలాగే ఆలూరులో 294 కేంద్రాలకు గాను 46 కేంద్రాలు, ఎమ్మిగనూరులో 272 పోలింగ్ కేంద్రాలకు గాను 33, కోడుమూరులో 275 కేంద్రాలకు గాను 30 పోలింగ్ కేంద్రాలు, మంత్రాలయంలో 237 పోలింగ్ కేంద్రాలకు గాను 25 కేంద్రాలు అత్యంత సమస్యాత్మకమైనవిగా ఉన్నాయి. అతి తక్కువగా కర్నూలులో 258 పోలింగ్ కేంద్రాలకు గాను 16 అత్యంత సమస్యాత్మకం, 7 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయి. గతంలో ఎన్నికల సమయంలో జరిగిన గొడవలు, అల్లర్లను దృష్టిలో పెట్టుకుని వీటిని ఎంపిక చేశారు. వాటిపై పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించింది. పాత నేరస్థులను స్థానిక తహసీల్దార్ల ముందు బైండోవర్ చేయడంతో పాటు వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టారు.



చాగలమర్రి: పెద్దవంగలి రోడ్‌షోలో పాల్గొన్న ప్రజలు, (ఇన్‌సెట్) కేపీ తండాలో ప్రసంగిస్తున్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



పాములపాడు: ఇస్కాల గ్రామంలో రోడ్‌షోకు హాజరైన జనం, (ఇన్‌సెట్) కోల్స్ ఆనందాపురం గ్రామంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దార సుధీర్



దేవనకొండ: కుంకనూరులో రోడ్‌షోకు తరలివచ్చిన ప్రజలు (ఇన్‌సెట్) నల్లచెలిమల గ్రామంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరూపాక్షి



బనగానపల్లె : టంగుటూరులో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి నిర్వహించిన రోడ్డుషోకు భారీగా తరలివచ్చిన ప్రజలు

ప్రచార పర్వం – ప్రజా దీవెనలు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు పట్టణాలు, పల్లెల్లో రోడ్‌షోలు నిర్వహిస్తున్నారు. ప్రజలు భారీగా తరలివచ్చి వీరి ప్రచారానికి సంఘీభావం తెలుపుతున్నారు. గజమాలలు వేస్తూ స్వాగతం పలుకుతున్నారు. హారతులు ఇచ్చి ఆశీర్వదిస్తున్నారు. సామాన్యులు సైతం వైఎస్సార్‌సీపీ జెండాలు చేతపట్టుకుని కదం తొక్కుతున్నారు.

-సాక్షినెట్‌వర్క్



ప్యాపిలి: అలేబాదుతండాలో గజమాలతో ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



బొమ్మలసత్రం: నంద్యాల పట్టణం 19వ వార్డులో భారీ గజమాలతో ఎమ్మెల్యే శిల్పారవి చంద్రకిశోర్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న ప్రజలు



కృష్ణగిరి: జి మల్లాపురంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవికి గజమాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



కర్నూలు: ఎమ్మెల్యే అభ్యర్థి ఇంతియాజ్ సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీలోకి చేరిన జొహరాపురం గ్రామస్తులు



కోడుమూరు రూరల్: కోడుమూరులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్



గోనెగండ్ల: పెద్దనేలటూర్ గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాల రెపరెపలు



నందవరం: సోమలగూడూరులో ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక



పెద్దకడబూరు: చిన్నకడబూరులో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి



ఓర్వకల్లు: ఉప్పలపాడులో రోడ్‌షోకు హాజరైన ప్రజలు, (ఇన్‌సెట్) మాట్లాడుతున్న పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



ఆత్మకూరు: కురుకుందలో రోడ్‌షోలో మాట్లాడుతున్న శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి

అక్రమాలు వెలికితీసిన ఉపగ్రహ ఛాయాచిత్రం

● రూ.3 లక్షలు జరిమానా విధింపు



కర్నూలు(న్యూటౌన్): ఉపగ్రహ ఛాయాచిత్రం రోడ్ మెటల్ తవ్వకాల్లో అక్రమాలను వెలికితీసింది. కల్లూరు మండలం తడకనపల్లె గ్రామంలోని సర్వే నంబర్ 413/ఎలో రోడ్ మెటల్ తవ్వకాలను శనివారం జిల్లా మైనింగ్ అధికారులు ఉపగ్రహ ఛాయాచిత్రం ద్వారా పరిశీలించారు. అక్రమాలు జరుగుతున్నట్లు నిర్ధారించి లక్ష్మీసాయినాథ స్టోన్ క్రషర్ ప్రొప్రైటర్ కె.వరలక్ష్మికి రూ.3 లక్షల జరిమానా విధించినట్లు జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ టి.రాజశేఖర్ తెలిపారు. నోటీసులు కూడా జారీ చేశామని పేర్కొన్నారు. తమ తప్పును అంగీకరించి రూ.3 లక్షలు అపరాధ రుసుం చెల్లించారని జిల్లా మైనింగ్ డిప్యూటీ డైరెక్టర్ వెల్లడించారు.

డిగ్రీ స్పెషల్ సప్లిమెంటరీకి 705 మంది దరఖాస్తు

కర్నూలు కల్చరల్: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో 2008 నుంచి 2014 మధ్య వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులకు స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షలకు ఈ నెల 5వ తేదీ వరకు 705 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుంతో ఈనెల 14వ తేదీ వరకు ఫీజు చెల్లించ వచ్చని వర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. 16వ తేదీ నుంచి డిగ్రీ రెండు, నాల్గవ సెమిస్టర్ పరీక్షలతో పాటుగా డిగ్రీ స్పెషల్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మ్యాథ్స్-3కి 138, కెమిస్ట్రీ-3కి 123, రిలేషనల్ బీడీఎస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-3కి 114, ఇంటర్నెట్ టెక్నాలజీ క్లౌడ్ కంప్యూటింగ్‌కు 83, ఫిజిక్స్ -3కి 81, కార్పొరేట్ అకౌంటింగ్-3కి 71, ఫిజిక్స్ -4కు 71, బి జినెస్ లాగ-3కు 64, కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ -3కి 63, ఫిజిక్స్-2 సబ్జెక్టుకు 59 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

రెచ్చిపోయిన టీడీపీ గూండాలు

● వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై హత్యాయత్నం



టీడీపీ గూండాల దాడితో తీవ్రంగా గాయపడిన రాజు, సోముబాబు

సి.బెళగల్: టీడీపీ గూండాలు రెచ్చిపోయారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై హత్యాయత్నానికి తెగబడ్డారు. సి.బెళగల్ మండలం ఇనగండ్ల గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ తిమ్మారెడ్డి తెలిపిన వివరాల మేరకు.. శుక్రవారం సాయంకాలం వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ, కోడుమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు, పార్టీ నాయకులు మండలంలోని పోలకల్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పోలకల్ ప్రచార కార్యక్రమానికి ఇనగండ్ల గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులతోపాటు కార్యకర్తలుగా ఉన్న రాజు, సోముబాబు వెళ్లారు. ప్రచారం అనంతరం తిరిగి గ్రామానికి వస్తున్న సందర్భంలో ఇనగండ్లలో టీడీపీ అభ్యర్థి, పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామంలోకి బైక్‌పై వచ్చిన సోముబాబు, రాజులను గుర్తించిన టీడీపీ గూండాలు రెచ్చిపోయారు. సోముబాబును బైక్‌పై నుంచి పక్కకు లాగి కిందకు తోశారు. అదేవిధంగా బైక్‌పై ఉన్న మరో వైఎస్సార్‌సీపీ కార్యకర్త రాజు కిందపడటంతో ఒక్కసారిగా పదుల సంఖ్యలో గుంపులుగా టీడీపీ మూకాలు సోముబాబు, రాజుపై అందుబాటులో ఉన్న కర్రలు, రాళ్లతో తీవ్రంగా దాడులు చేసి గాయపరిచారు. గుండాల దాడుల నుంచి తీవ్ర రక్త గాయాలతో తప్పించుకున్న బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దారినపోయే తమపై టీడీపీ ప్రచారంలో పాల్గొన్న ఇనగండ్ల, గూడూరు మండలం జూలకల్, ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తులు కర్రలు, రాళ్లతో దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని బాధితులు పోలీసలకు ఫిర్యాదు చేశారు. రాజు, సోముబాబుల ఫిర్యాదు మేరకు ఇనగండ్ల గ్రామానికి చెందిన చందన్న, అఖిల్, విజయరాజు, రవి, చిన్న నాగేంద్ర, ఈశ్వర్, ఎస్ రాజు, రఘురాముడు, బడేసాబ్, ఎస్ రఘు.. తదితరులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తిమ్మారెడ్డి తెలిపారు. కాగా తీవ్ర గాయాలైన బాధితులను కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి వైద్యం చేయించడంతో ప్రాణాపాయం తప్పినట్లు బాధితుల కుటుంబ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు.

రేపటి నుంచే పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్

- ఫెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వేసేలా చర్యలు
- మూడు రోజులు అవకాశం
- ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు
- ప్రతి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు
- జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల సంఖ్య 20,365, హోం ఓటింగ్ ఓటర్ల సంఖ్య 997



కర్నూలు(సెంట్రల్): సాధారణ ఎన్నికల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. అలాగే హోం ఓటింగ్‌కు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసర సేవల శాఖల ఉద్యోగులు మాత్రం పోస్టల్ బ్యాలెట్‌ను మే 6, 7, 8 తేదీల్లో వినియోగించుకునేలా జిల్లా ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంది. ఇందుకోసం ప్రతి నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఆయా కేంద్రాల్లో నిర్ణయించిన తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు ఓటు వేసేలా చర్యలు తీసుకున్నారు. అలాగే హోం ఓటింగ్ ప్రక్రియను కూడా 6, 7, 8 తేదీల్లో చేపట్టనున్నారు. ఇందుకోసం కూడా జిల్లా ఎన్నికల సంఘం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. జిల్లాలో 997 మంది హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

జిల్లాలో 20,365 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం 20,365 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో అత్యవసర సేవలకు సంబంధించి 33 శాఖల నుంచి ఫామ్–12డీ ద్వారా 1,604 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇక ఎన్నికల విధుల్లో పాల్గొనే 15,480 మంది ఉద్యోగులు ఫామ్ –12 ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో పనిచేస్తూ ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు 3,281 మంది కూడా పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే విధానం పూర్తిగా రహస్య ఓటింగ్ పద్ధతిలో ఉంటుంది. గతంలో బహిరంగంగా ఓటు వేసి పోస్టు ద్వారా పంపుతుండడంతో దుర్వినియోగం అవుతుందని ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారి ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసింది. పటిష్ట పోలీసు బందోబస్తు, రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో పోస్టల్ బ్యాలెట్‌ను ఉద్యోగులు వినియోగించుకోవాల్సి ఉంటుంది.

పోస్టల్ బ్యాలెట్ ఓటు ఎలా వేయాలంటే..

- 13ఏ డిక్లరేషన్‌లో బ్యాలెట్ పేపర్ సీరియల్ నంబర్ నమోదు చేయాలి
- డిక్లరేషన్‌లో ఓటరు తప్పకుండా సంతకం చేయాలి
- డిక్లరేషన్‌పై అటెస్టేషన్ తప్పనిసరిగా ఉండాలి
- పోస్టల్ బ్యాలెట్‌పై అభ్యర్థి పేరుకు సంబంధించిన ఎంపిక చేసిన స్థలంలో టిక్ లేదా ఇంటు గుర్తు పెట్టాలి
- పోస్టల్ బ్యాలెట్‌పై సంతకం చేయరాదు. పేరు రాయరాదు
- ఓటు నమోదు చేసిన తరువాత పోస్టల్ బ్యాలెట్‌ను 13బీ కవర్‌లో పెట్టి అతికించాలి
- 13బీ కవర్‌పైన పోస్టల్ బ్యాలెట్ సీరియల్ నంబర్‌ను తప్పని సరిగా రాయాలి
- 13బీ కవర్‌ను డిక్లరేషన్ 13సీ కవర్‌లో పెట్టి సీలు వేయాలి
- 13సీ కవర్‌ను సంబంధిత బ్యాలెట్ బాక్స్‌లో వేయాలి

ఫెసిలిటేషన్ సెంటర్ల వివరాలు..

నియోజకవర్గం	ఫెసిలిటేషన్ ఏర్పాటు చేసే పాఠశాల
కర్నూలు	ఇందిరాగాంధీ మెమోరియల్ మునిసిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల, కర్నూలు
పాణ్యం	గవర్నమెంట్ హై స్కూల్ ఫర్ బాయ్స్, బిక్యాంపు, కర్నూలు
పత్తికొండ	గవర్నమెంట్ హైస్కూల్, పత్తికొండ
కోడుమూరు	గవర్నమెంట్ టౌన్‌మోడల్ హైస్కూల్ నియర్ కోట్ల సర్కిల్, కర్నూలు
ఎమ్మిగనూరు	ఎంపీడీఓ ఆఫీస్ మీటింగ్ హాలు, ఎమ్మిగనూరు
మంత్రాలయం	జెడ్పీ హైస్కూల్, మంత్రాలయం
ఆదోని	నెహ్రూ మెమోరియల్ మునిసిపల్ ఉన్నత పాఠశాల, మునిసిపల్ గ్రౌండ్, ఆదోని
ఆలూరు	గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ 2, అంబేడ్కర్ సర్కిల్, ఆలూరు

తొలిసారి హోం ఓటింగ్ అవకాశం

కేంద్ర ఎన్నికల సంఘం తొలిసారి 85 ఏళ్ల దాటిన వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే దీర్ఘకాలిక రోగులకు హోం ఓటింగ్‌కు అవకాశం కల్పించింది. జిల్లాలో ఫామ్–12డీ ద్వారా 997 మంది హోంఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ క్రమంలో హోం ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ కోసం 60 మొబైల్ పోలింగ్ టీంలను ఏర్పాటు చేశారు. ఒక్కో టీంలో పీఓ, ఓపీఓ, మైక్రో అబ్జర్వర్, పోలీసు, వీడియో గ్రాఫర్ ఉంటారు. రహస్య ఓటింగ్ పద్ధతిలో హోం ఓటింగ్ ప్రక్రియను నిర్వహిస్తారు. అయితే ఓటింగ్ కంపార్టుమెంట్‌లో ఓటరు పోస్టల్ బ్యాలెట్‌లో వారి ఓటును మార్కు చేస్తారు. కాగా, హోంఓటింగ్ ప్రక్రియను ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు లేదా వారి ఏజెంట్ల సమక్షంలో నిర్వహిస్తారు. అంతేకాక హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏ తేదీలో.. ఏ సమయంలో నిర్వహిస్తారో ముందుగానే బీఎల్‌ఓల ద్వారా సమాచారం ఇస్తారు.

ఎవరు ఎక్కడ ఓటు వేయాలంటే..

- కర్నూలు జిల్లాలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు ఏ నియోజకవర్గంలో ఓటు ఉంటుందో ఆ నియోజకవర్గానికి సంబంధించిన ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు వేయాలి
- ఇతర జిల్లాలో ఓటు హక్కు ఉన్న ఉద్యోగులు వారు పనిచేస్తున్న నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లోనే ఓటు వేయాలి.
- ఇతర జిల్లాల పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తమ సొంత జిల్లాలోని నియోజకవర్గాలకు వెళ్లకుండా పనిచేసే ప్రదేశంలోనే ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలోనే పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి. వారు సొంత నియోజకవర్గాలకు వెళ్లినా పోస్టల్ బ్యాలెట్ ఉండదు.

ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగుల్లో ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి. జిల్లాకు చెందిన ఉద్యోగులు తమ ఓటు ఉన్న ఆర్వో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు వేయాలి. ఇతర జిల్లాల్లో ఓటు ఉన్న ఉద్యోగులు వారు పని చేస్తున్న నియోజకవర్గంలో ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేయాలి. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం 20,365 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. హోం ఓటింగ్ కోసం 997 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 6, 7, 8 తేదీల్లో పోస్టల్ బ్యాలెట, హోంఓటింగ్ కోసం ఏర్పాట్లు పూర్తి చేశాం. – డాక్టర్ జి.సృజన, కలెక్టర్

క్లుప్తంగా

వినూత్న ప్రచారం



పండ్ల వ్యాపారిని ఓటు వేయాలని కోరుతున్న సుభాష్ చంద్రబోస్, తదితరులు

కర్నూలు(టౌన్): వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ బీసీ సెల్ కార్యదర్శులు లక్ష్మీకాంతయ్య, కె.నాగేశ్వరమ్మ, పార్టీ నాయకులు చంద్రకళబాయ్, చంద్రికమ్మ, మల్లేష్, మధు, శేఖర్‌లతో కలిసి ముఖాలకు మాస్కులు ధరించి శనివారం రాత్రి వినాయక ఘాట్ వద్ద ఉన్న స్ట్రీట్ మార్కెట్‌లో ప్రచారం నిర్వహించారు. చిరు వ్యాపారులను కలసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కర్నూలు అసెంబ్లీ అభ్యర్థి ఇంతియాజ్, పార్లమెంట్ అభ్యర్థి బీవై రామయ్యలను గెలిపించాలని కోరారు.

మద్దిలేటి స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



భక్తులతో కిటకిటలాడుతున్న ఆలయం

బేతంచెర్ల: చైత్ర మాసం శనివారం సందర్భంగా బేతంచెర్ల ఆర్ఎస్ రంగాపురం శివారులో వెలసిన లక్ష్మీ గణమద్దిలేటి నరసింహస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వివిధ సేవల ద్వారా ఆలయానికి రూ.12,19,345 ఆదాయం వచ్చినట్లు ఉప కమిషనర్, ఆలయ ఈఓ రామాంజనేయులు, చైర్మన్ రామచంద్రుడు తెలిపారు.

ఒకే కాన్పులో ముగ్గురు శిశువుల జననం



ముగ్గురు శిశువులతో శ్రీదేవి

సి.బెళగల్: మండలంలోని చింతమానుపల్లె గ్రామానికి చెందిన శ్రీదేవి ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. గ్రామానికి చెందిన వడ్డెరాజు, శ్రీదేవి దంపతులకు మొదటి సంతానంగా రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. రెండో కాన్పులో భాగంగా శ్రీదేవిని శుక్రవారం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి ఆమెకు సిజేరియన్ చేయగా ముగ్గురు శిశువులకు జన్మనివ్వడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధుల్లేవు. ముగ్గురిలో ఒకరు బాలుడు కాగా.. ఇద్దరు బాలికలు ఉన్నట్లు తండ్రి వడ్డె రాజు తెలిపారు.

అప్పుల బాధతో ఆత్మహత్య

ఆలూరు: అప్పుల బాధ తాళలేక ఓ యువకుడు ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఆలూరులోని కోయినగర్‌లో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు.. చిప్పగిరి మండలం రామదుర్గం గ్రామానికి చెందిన ఈడిగ తిక్కయ్య కుమారుడు ఈడిగ మనోజ్ గౌడు(35) బతుకు దెరువు కోసం ఆలూరుకు ఐదేళ్ల క్రితం భార్య పల్లవితో కలసి వచ్చారు. రూ. 40 లక్షలతో ప్రొక్లెయిన్ కొనుగోలు చేశాడు. కుటుంబ పోషణ కోసం అధిక వడ్డీకి అప్పు చేశాడు. వాటిని తీర్చే దారిలేక శుక్రవారం రాత్రి అందరూ నిద్రపోయాక ఇంట్లోనే ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. ఉదయం నిద్రలేసేసరికి భర్త ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించడంతో పల్లవి స్థానికుల సాయంతో కిందకు దించి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఏఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మనోజ్ గౌడు కుటుంబాన్ని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినె విరూపాక్షి, నాయకులు వైకుంఠం మల్లికార్జునచౌదరి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ పద్మజ, జెడ్పీటీసీ సభ్యుడు ఏరూరుశేఖర్, ఎంపీపీ రంగమ్మ పరామర్శించారు.

సింగరాజు పల్లెలో..

కొత్తపల్లి: మండలంలోని సింగరాజు పల్లె గ్రామానికి చెందిన రైతు మద్దిరాల లింగారెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తనకున్న ఐదు ఎకరాలతో పాటు మరో ఎనిమిది ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండేవాడు. రెండేళ్లుగా నష్టాలతో రూ.6 లక్షల వరకు అప్పుఅయ్యింది. ఎలా తీర్చాలో తెలియక గత నెల 27న నందికుంట సమీపంలో పురుగు మందు తాగాడు. బంధువులు ఆత్మకూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కర్నూలుకు తీసుకెళ్లారు. కోలుకోలేక శనివారం మృతి చెందాడు. మృతుడికి కుమారుడు, కుమార్తె, భార్య ఉన్నారు. భార్య భారతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఏఎస్ఐ బాబా ఫక్రుద్దీన్ తెలిపారు.

విష్ణు అనుచరులు వైఎస్సార్‌సీపీలో చేరిక



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీకి చెందిన యువకులు

కోడుమూరు: మండలంలోని అనుగొండ గ్రామానికి చెందిన ఎదురూరు విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు 100మంది శనివారం కోడుమూరులో కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనుగొండ గ్రామానికి చెందిన విష్ణు అనుచరులు రామక్రిష్టారెడ్డి, సర్వేశ్వర రెడ్డి, మధుసూధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బోయ భాస్కర్, నరసింహులు, పరమేష్, రామాంజినేయ, సుధాకర్, మౌలాలి, మహేష్, వెంకటేష్, కంకణ, పాపన్న, బజారి, సాయిపతి, సోమన్న, కురువ నాగేష్, రాఘవేంద్రలు వైఎస్సార్‌సీపీలో చేరగా, వారికి కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్‌లు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక

కోడుమూరుకు చెందిన అద్దుగల కల్యాణ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం టీడీపీకి చెందిన 50మంది యువకులు వైఎస్సార్‌సీపీ చేరగా, వారికి కుడా మాజీ చైర్మన్ అభ్యర్థి కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సతీష్‌లు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్ రెడ్డి, మాజీ ఉపసర్పంచు ప్రవీణ్‌కుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు, స్థానిక నాయకులు సాజిత్ ఆలీ, మల్లారెడ్డి, మగ్బూల్, సాయి, జగదీష్, మాసుమ్ తదితరులు పాల్గొన్నారు.

అంతు చూస్తామని మాజీ మంత్రి తండ్రి బెదిరిస్తున్నాడు

- చిప్పగిరి మండల కో ఆప్షన్ మెంబరు సార్వన్‌ఖాన్ ఆరోపణ



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

హొళగుంద: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి విరూపాక్షికి అనుకూలంగా ప్రచారం చేస్తే తన ఇంటికి నిప్పు పెడతానని, అంతు చూస్తామని మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం తండ్రి బసప్ప బెదిరిస్తున్నాడని చిప్పగిరి మండలం కో ఆప్షన్ మెంబరు సార్వర్‌ఖాన్ ఆరోపించారు. శనివారం ఆయన వైఎస్సార్‌సీపీ నాయకులు బుసినే శ్రీరాములు, మండల కన్వీనర్ షఫివుల్లాతో కలిసి విలేకరులో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీతో పాటు విరూపాక్షి మీద అభిమానంతో ప్రచారంలో తిరుగుతున్నాని చెప్పారు. ఇది గిట్టని జయరాం తండ్రి బసప్ప ఫోన్ చేసి కులం పేరుతో దూషిస్తూ, అంతు చూస్తానని బెదిరించారన్నారు. అయినా బెదిరే ప్రసక్తేలేదన్నారు. తమ మైనార్టీలంతా ఏకమై గుంతకల్లు జయరాం ఓటమికి కృషి చేసి ఆయన తండ్రికి తగిన బుద్ధి బెబుతామన్నారు.

మా వాళ్లను బెదిరిస్తే సహించం

వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తే ఖబడ్దార్ అని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి సోదరుడు బుసినే శ్రీరాములు హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు మానుకోవాలని, లేని పక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ప్రజలకు మంచి చేసి ఎన్నికల్లో గెలవాలే తప్పా ఇలా దౌర్జన్యాలు, బెరింపులకు పాల్పడితే ఓట్లు పడవన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి తోడున్నంత వరకు భయపడే ప్రసక్తే లేదన్నారు.

బుడ్డా ప్రచారంలో ఆర్మీ జవాన్

సాక్షి, నంద్యాల: తెలుగుదేశం శ్రీశైలం అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి ఎన్నికల ప్రచారంలో ఆర్మీ జవాన్ పగిడి శివకుమార్ కొద్ది రోజులుగా పాల్గొంటున్నారు. మహానంది మండలం గోపవరానికి చెందిన శివకుమార్ ఆర్మీలో జవాన్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి స్వగ్రామానికి వచ్చిన శివకుమార్... బుడ్డా వెంట తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. తెలుగుదేశాన్ని గెలిపించాలంటూ ఆ పార్టీ జెండాలు పట్టుకుని, కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్నారు. బుడ్డా అనుచరుడిగా చలామణి అవుతూ గ్రామంలో బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ మేరకు అతనిపై నియోజకవర్గ ప్రజలు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. పూర్తి ఆధారాలతో జిల్లా ఎన్నికల అధికారితో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారికి, చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు.



టీడీపీ అభ్యర్థి బుడ్డా వెంట ఎన్నికల ప్రచారం చేస్తున్న పి.శివకుమార్

డోర్ టు డోర్ పింఛన్ల పంపిణీకి నేడు ఆఖరు రోజు

కర్నూలు(అగ్రికల్చర్): మే నెలకు సంబంధించి డోర్ టు డోర్ పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఈనెల 5వ తేదీ వరకు జరుగుతుంది. సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి పింఛన్ల పంపిణీకి ఆదివారం ఆఖరు రోజు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4,68,742 పింఛన్లు ఉండగా.. 1,15,348 మందికి సచివాలయ ఉద్యోగుల ద్వారా డోర్ టు డోర్ పంపిణీ చేస్తున్నారు. 3,53,394 మందికి డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు నగదు జమ చేశారు. శనివారం సాయంత్రం ఐదు గంటల సమయానికి 1,10,717 మందికి సచివాలయ ఉద్యోగులు డోర్ టు డోర్ పింఛన్లు పంపిణీ చేశారు. ఇంకా 4,631 మంది పింఛన్లు పొందాల్సి ఉంది. కర్నూలు జిల్లాలో 61,583 పింఛన్లు డోర్ టుడోర్ పంపిణీ చేయాల్సి ఉండగా... 58,908, నంద్యాల జిల్లాలో 53,761 పింఛన్లకు 51,809 పించన్‌లను ఇంటి దగ్గరే పంపిణీ చేశారు. పింఛన్లు పొందనివారు... ఆదివారం సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్ పొందవచ్చని డీఆర్‌డీఏ అధికారులు సూచించారు. ఈ అవకాశాన్ని పింఛన్‌దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాగా డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు పొందిన పింఛన్ సొమ్మును డ్రా చేసుకునేందుకు వరుసగా మూడో రోజైన శనివారం కూడా పింఛన్‌దారులు పోటెత్తారు. చంద్రబాబు కుట్రల కారణంగానే ఐదేళ్ల తర్వాత మండుటెండల్లో రోడ్డెక్కాల్సి వచ్చిందని పలువురు పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు.

వడదెబ్బతో వృద్ధురాలి మృతి



శేషమ్మ (ఫైల్)

కొత్తపల్లి: తీవ్రమైన ఎండ వేడిమికి వడదెబ్బ తగలడంతో ఓ వృద్ధురాలు మృతి చెందిన ఘటన శనివారం దుద్యాల గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గురువగళ్ల శేషమ్మ (95) రేకుల షెడ్డులో నివాసముంటోంది. శనివారం ఎండ వేడిమితో వడదెబ్బకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, సామిరెడ్డి, ముర్తుజావలి, ఉస్మాన్ తదితరులు ఆమెకు నివాళులు అర్పించారు.

నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించండి



సమావేశంలో మాట్లాడుతున్న స్పెషల్ పోలీసు అబ్జర్వర్లు

- స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా

నంద్యాల: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌ను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా పోలీసు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణ, భద్రతా చర్యలపై స్పెషల్ పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా, అదనపు డీజీ (లా అండ్ ఆర్డర్) శంఖబ్రత బాగ్చి సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు పంకజ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీనివాసులు, పోలీసు పరిశీలకులు హిమాన్షు శంకర్ త్రివేది, కర్నూలు రేంజి డీఐజీ సీహెచ్ విజయారావు, జిల్లా ఎస్పీ కె. రఘువీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసు స్పెషల్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా మాట్లాడుతూ సాధారణ ఎన్నికల పోలింగ్ నిర్వహణలో ఏదో ఒక పార్టీకి సపోర్టు చేయకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు. నేర చరిత్ర కలిగిన వారిపై బైండోవర్ కేసులు నమోదు చేయడమే కాకుండా వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠినంగా వ్యవహరించాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఈవీఎం యంత్రాలను తరలించే వాహనాలు మధ్యలో ఎక్కడా ఆగకుండా నేరుగా స్ట్రాంగ్ రూమ్‌కే చేర్చాలన్నారు. పైలట్ కాన్వాయ్ వెనుక రివర్స్ కెమెరా ఉండాలని, అందులో ఈవీఎం యంత్రాలను తరలించే వాహనాల దృశ్యాలు పూర్తిగా రికార్డు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హోమ్ ఓటింగ్/పీడబ్ల్యూడీ ఓటర్లకు వినియోగించుకునే ఓటు హక్కు గురించి రాజకీయ పార్టీలకు షెడ్యూల్ ఇచ్చి వారి నుంచి అక్నాలెడ్జ్‌మెంట్ తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్, ఎస్పీ జిల్లాలో ఎన్నికల నిర్వహణ సందర్భంగా తీసుకుంటున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఎస్‌డీపీఓలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి పద్మశాలీయుల సంపూర్ణ మద్దతు

కర్నూలు(అర్బన్): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలీయులు ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానించినట్లు ఆంధ్రప్రదేశ్ పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి సింగరి చంద్రశేఖర్ తెలిపారు. శనివారం అత్యవసరంగా జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు తీర్మాణాలు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'నవ రత్నాలను' మరో ఐదేళ్లు కొనసాగిస్తామని ప్రకటించడంతో వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టోను పూర్తిగా సమర్థిస్తున్నామన్నారు. అమ్మ ఒడి కింద ఇస్తున్న రూ.15 వేలను రూ.17 వేలకు పెంచడంతో పాటు వైఎస్సార్ చేయూత తదితర పథకాలను కొనసాగిస్తామని, ఆరోగ్యశ్రీని మరింత విస్తరిస్తామని ప్రకటించడం శుభపరిణామని పేర్కొన్నారు. అనేక పథకాలను యథావిధిగా కొనసాగిస్తామని చేసిన ప్రకటనను సమర్థిస్తూ తీర్మానం చేశామన్నారు.

నగదు, మద్యం అక్రమ తరలింపుపై నిఘా

- జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రఘువీర్‌రెడ్డి

మహానంది: ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టుల్లో నగదు, మద్యం తరలింపుపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్లు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. గాజులపల్లె చెక్‌పోస్టు వద్ద శుక్రవారం భారీగా మద్యం బాక్సులు స్వాధీనం చేసుకున్న ఘటనపై శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఎస్పీ రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తాజాగా గోవా నుంచి విజయవాడకు తరలుతున్న 900 బాక్సుల్లో ఉన్న రూ. 55 లక్షల విలువైన మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పోలీసులకు అనుమానం రాకుండా లారీలో ముందు, వెనుక భాగాల్లో పశువుల దాణా బస్తాలు వేశారన్నారు. ఈ ఘటనలో పూణేకు చెందిన జితేంద్రకుమార్ గిద్వానీ, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీ జిల్లాకు చెందిన రాజేష్‌ను అరెస్ట్ చేశామన్నారు. మద్యం బాక్సుల్లో కీలకంగా ఉన్న హరీష్ దీపక్ హిమాన్స్, ట్రక్ ఓనర్ సునిల్ సింగ్‌ల కోసం గాలింపు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి, సీఐ శివకుమార్‌రెడ్డి, ఎస్ఐలు జి.నాగేంద్రప్రసాద్, మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ ఓట్లు... టీడీపీ పాట్లు!

- ఓటమి భయంతో వాటి కొనుగోలుకు ఎత్తులు
- యాత్రల పేరుతో యువకులకు గాలం
- ఓట్ల కొనుగోలుకు బరితెగించిన ఓ బీజేపీ నేత
- ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ప్రలోభాల పరంపర ముమ్మరం

కర్నూలు: ఓటమి భయం కర్నూలులో తెలుగుదేశం పార్టీని వెంటాడుతోంది. బీజేపీతో పొత్తు వల్ల టీడీపీపై ముస్లింలలో పూర్తి వ్యతిరేకత ఉండటం ఆ పార్టీ నాయకుడిని బెంబేలెత్తిస్తోంది... ఎంతగా అంటే బీజేపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం చేయలేనంతగా. మీరూ వద్దు... మీ జెండాలు వద్దు.. అంటూ ఎన్నికల ప్రచారానికి భారతీయ జనతా పార్టీ నేతలను పూర్తిగా దూరం పెట్టేశారు.

ప్రలోభాల పరంపర మరింత ముమ్మరం..

ఎన్నికల విధులను నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు ముందస్తుగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేశారు. కర్నూలు జిల్లాలో 20,557 మంది 33 శాఖలకు సంబంధించిన ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఎన్నికల విధులకు వెళ్లే ఉద్యోగ, ఉపాధ్యాయ పోలీసు సిబ్బంది ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ అర్హులను గుర్తించి సంబంధిత ఎన్నికల అధికారులకు జాబితాలను నివేదించింది. దీంతో పోస్టల్ బ్యాలెట్లపై టీడీపీ నేతలు కన్నేసి ప్రలోభాల పరంపరను మరింత ముమ్మరం చేశారు. పోలీసు, రెవెన్యూ శాఖల్లో ఉద్యోగాలు చేసి పదవీ విరమణ పొంది అనుకూలంగా ఉన్న వారి ద్వారా ఉపాధ్యాయ, పోలీసు శాఖ ఉద్యోగుల ఓట్లు కొనుగోలుకు గాలం వేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. ఎన్నికల విధులు నిర్వహించే మొత్తం 33 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వారు పోస్టల్ బ్యాలెట్ల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయా ఓట్లను గంపగుత్తగా కొనుగోలు చేసేందుకు ఓ పారిశ్రామికవేత్త స్వయంగా బేరసారాలకు దిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కర్నూలు సెగ్మెంట్ పరిధిలోకి ఎవరెవరు వస్తారనే విషయాన్ని తెలుసుకుని బేరసారాలు సాగిస్తున్నారు. ఒక్కొక్కరికి రూ.5 వేలు వరకు ఇస్తామంటూ ఆశ చూపుతున్నారు. కొందరు సమ్మతిస్తుండగా మరికొందరు చూద్దాంలే అంటూ దాటవేస్తున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే ఎన్నికల అధికారుల కళ్లుగప్పి వార్డుల్లో చీరల పంపిణీ ప్రారంభించగా సుమారు రూ.2 లక్షల విలువైన చీరలు అధికారుల తనిఖీల్లో పట్టుబడగా వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

బూత్ స్థాయి నేతలకు తాయిలాలు...

వార్డుల్లో ప్రచారాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నప్పటికీ ఓటర్ల నుంచి ఆశించిన స్పందన లేకపోవడంతో ఆ నేత పోల్ మేనేజ్‌మెంట్‌నే నమ్ముకున్నాడు. ఎన్‌జీఓ అసోసియేషన్ జిల్లా మాజీ అధ్యక్షుడి పర్యవేక్షణలో కొంతమంది పదవీ విరమణ పొందిన ఉద్యోగులను చేరదీసి వారి ద్వారా అన్ని వర్గాల ఓటర్లను కొనుగోలు చేసేందుకు బేరసారాలు సాగిస్తున్నారు. అందులో భాగంగా వార్డుల్లో పట్టు ఉన్న వారిని ఎంచుకుని వారికి తాయిలాలు ప్రకటిస్తూ పోలింగ్ ముందు రోజుతో పాటు పోలింగ్ నాడు ప్రణాళికాయుతంగా పనిచేసేలా ఒప్పందాలు చేసుకుంటున్నట్లు ఆయన దగ్గర పనిచేసే కార్యకర్తలే చర్చించుకుంటున్నారు. టీడీపీ నాయకత్వం బలహీనంగా ఉన్న వార్డుల్లో ఓటర్లను ప్రభావితం చేసే నేతలకు డబ్బు ఎర చూపి మద్దతు కోరుతున్నారు. వారి బలాన్ని బట్టి ఒక్కొక్కరికి రూ.5 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు ఇచ్చి ఇతర పార్టీ నేతలతో అంతర్గత ఒప్పందాలు కూడా చేసుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది. ఒకవైపు సాధారణ ఓటర్ల మద్దతును కూడగట్టేందుకు కానుకలు, తాయిలాలతో ఎర వేస్తూనే ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల ఓట్లపై కూడా కన్నేశారు. తెలిసినవారికి నేరుగా ఫోన్‌లో మాట్లాడి తనకు ఓటు వేయాలని విన్నవిస్తున్నట్లు సమాచారం.

యువకులకు టూర్లతో ఎర...

పోల్ మేనేజ్‌మెంట్ పట్ల అవగాహన ఉండి చురుకుగా ఉన్న యువకులను వార్డుకు 10 నుంచి 15 మంది చొప్పున ఎంపిక చేసి నెలకు రూ.6 వేల చొప్పున రెండు నెలల నుంచి జీతాలు చెల్లిస్తూ ప్రచార కార్యక్రమాలకు టీడీపీ వారు వినియోగించుకుంటున్నారు. కర్నూలు సెగ్మెంట్‌లో మొత్తం 33 వార్డులు ఉండగా కనీసం 3 వేల మంది యువకులకు ఈ తరహాలో జీతాలు చెల్లిస్తున్నట్లు చర్చ జరుగుతోంది. అలాగే కర్నూలు నగరంలో వడ్డీ వ్యాపారుల జాబితా సిద్ధం చేసి వారి ద్వారా నగదును ఓటర్లుకు ఇచ్చే ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు చర్చ జరుగుతోంది.